కథ

# మహాలక్ష్మి

**- వలివేటి నాగచంద్రావతి**

"అవున్నా అది నాకోసం, నా తృప్తికోసం వాడుకుంటాను" ఈ మాటలంటున్నది ఎవరోకాదు, మా అత్తగారు శ్రీమహాలక్ష్మి.

డైనింగ్‌టేబుల్ దగ్గర నుంచుని పెసరట్లలో ఉప్మా సర్ది మడిచి కాస్‌రోల్‌లో పెడుతున్నదాన్నల్లా కొద్దిగా తలెత్తి సునందకేసి చూసి కళ్లెగరేశాను- 'అసలురంగు బయటకొస్తోంది చూశావా?' అన్నట్టు.

పెనంమీద పెసరట్టు వేస్తోంది మా తోటికోడలు సునంద. అట్టు తిప్పబోయేదల్లా ఆగిపోయి తను విన్నది నిజమేనా అన్నట్టు అపనమ్మకంగా చూస్తోంది.

తల్లినుంచి ఎదురుచూడని ఆ సమాధానానికి కంగుతిన్నట్టున్నారు పాపం- మా బావగారు అవాక్కయిపోయారు.

చదువుతున్న పేపరడ్డు తీసి కళ్ళు పెద్దవిచేసి చూస్తున్నారు మా మామగారు జానకిరామయ్య గారు భార్యకేసి.

నడవాలో వాష్‌బేసిన్ దగ్గర షేవ్ చేసుకుంటున్న మా శ్రీవారు శ్రీధర్ ఉలిక్కిపడి గడ్డంమీద గాటుపెట్టుకుని 'ష్... అబ్బ' అన్నారు.

ఇక్కడే నాకొళ్ళుమండేది.

ఆవిడ ఏ లోభమోహమదమాత్సర్యాలూ అంటని దైవాంశ సంభూతురాలయినట్టూ, జస్ట్- ఇప్పుడే మరిచిపోయి మానవమాత్రురాలిలా మాట్లాడుతున్నట్టూ వీళ్ళంతా ఏమిటా ఉక్కూ...

సంగతేమిటంటే ఈ శ్రీ మహాలక్ష్మిగారికి వాళ్ళ పుట్టింటివాళ్ళు పసుపు, కుంకుమ కింద ఇచ్చిన పొలంమీద ప్రతీ సంవత్సరం దండిగా ఆయివేజు వస్తుందట. రాగానే దాన్ని మామగారి చేతిలోనో బావగారి చేతిలోనో పెట్టెయ్యటం అలవాటట. ఈసారలా ఇవ్వలేదు. ఏదో అవసరంపడి బావగారడిగితే ఫెళ్ళున అదీ జవాబు.

"కారణముంటేనేగానీ అలా అనరు అత్తమ్మ" నా నొసలవిరుపు చూసుకుంటూ- మా అత్తగారటు వెళ్ళిపోగా చూసి అంది సునంద.

"అవును" వంతపాడారు మా బావగారు.

ఆవిడంత ఖరాఖండీగా 'నా డబ్బు అది. నా ఇష్టమొచ్చినట్టు ఖర్చుపెట్టుకుంటాను' అని కుండబద్దలు కొట్టినా- 'అబ్బ, ఎంత నమ్మకమో వీళ్లకి ఆవిడమీద.

ఇప్పుడే ఏమిటీ- నేను కాపురానికి వచ్చినప్పట్నించీ- ఊహు కాదు- పెళ్ళికాకముందునించే చూస్తున్నాను. ఈ ఇంటిల్లిపాదికీ ఆవిడమీదున్న విశ్వాసాన్నీ ఆవిడ మాటకిచ్చే విలువనీ

పెళ్ళికాకముందేనా- అదెలాగా- అంటారా?

మాదో బుల్లి ప్రేమకథ. ఓ పెద్ద షోరూమ్‌లో రిసెప్షనిస్టుని. కస్టమరుగా తరచూ ఆ షాపుకి వచ్చే శ్రీధర్‌తో మూణ్ణెళ్ళ పరిచయం, ఆర్నెల్ల చెలిమి. మా కులాలమధ్య ఉన్న బేదం మా పెళ్ళికి అభ్యం తరమవుతుందేమోనని శ్రీధర్ సంశయపడేవాడు. ఆర్థికంగా శ్రీధర్‌కంటే చాలా మెట్లు దిగువనున్నవాళ్ళం మేం. ఈ అంతస్తుల తారతమ్యం మేమొకటవటానికి ఆటంకమవుతుందని నేను భయపడేదాన్ని.


అనుకున్నంతా అయింది. ఓరోజు మొహం వేలాడేసుకు వచ్చాడు శ్రీధర్. "రాశీ, అమ్మ మన పెళ్ళికి ఒప్పుకోటం లేదు" అంటూ.

'కులం మతం వేరవటం వివాహానికి ఎప్పుడూ సమస్యకాదట. మనం అతి సులువుగా సర్దుకోగల మనుకునే లేదా మార్చుకోగలమనుకునే ఆహారపు అలవాట్లూ ఆచార వ్యవహారాల్లో తేడాలే ఎప్పుడో ఒకప్పుడు మనలో తీవ్ర మనస్తాపాన్ని కలగజేస్తాయట. అవే పెద్దపెద్ద వైషమ్యాలుగా బలపడి కుటుంబ విచ్ఛిత్తికి దారితీస్తాయట. ఆ పరిణామం ఆవిడగారు అస్సలు భరించలేరట'- అదీ శ్రీధర్‌కి తల్లి చెప్పిన గొప్ప కారణం.

గుడ్డేంకాదూ- మేము వాళ్ళకంటే ఐశ్వర్యవంతులమై కట్నకానుకలతో వాళ్ళ ఇల్లు నింపేమంటే అప్పుడు ఆవిడ శంకలన్నీ ఆ డబ్బు వరదలో కొట్టుకుపోయుండేవికాదూ.

"ఛఛ. అమ్మ అలా డబ్బుకి కక్కుర్తిపడే మనిషికాదు" తల్లిమీద మాటపడనీడు శ్రీధర్.

సరే, మా వాదనల మాట అటుంచితే- కిమ్ కర్తవ్యం?



"అమ్మ సందేహం పోగొట్టగలగాలి" తేల్చాడు శ్రీధర్.

తప్పదు. శ్రీధర్ తనవాళ్ళని ఎదిరించి నన్ను చేపట్టగల ధీరుడు కాదు. నన్ను వదులుకోగల భీరువూ కాదు. నాకూ శ్రీధర్ కావాలి.

కార్యరంగంలోకి దిగాం ఇద్దరం. శ్రీ మహాలక్ష్మిగారి సమ్ముఖానికి ఎన్నో విన్నపాలు, అభ్యర్థనలు. నచ్చచెప్పగల రాయబారులతో ప్రాధేయపూర్వక హామీలు. ఇలా ఎన్నో ఎన్నో...

ఈ ప్రయత్నాలకే పట్టింది ఆర్నెల్లు. అనంతరం మొహం చాటంత చేసుకు చెప్పాడు శ్రీధర్ శుభవార్తని "అమ్మ మన పెళ్ళికి ఒప్పుకుంది" అంటూ.

మరి- తండ్రీ, అన్నగారో... మరో ఆర్నెల్లా? హడలుపుడుతోంది లోపల్లోపల. "అమ్మ ఒప్పుకుంటే అందరూ యస్సన్నట్టే" బెంగతీర్చాడు శ్రీధర్.

అప్పటికే పూర్తిగా అర్థమైపోయిందిలెండి నాకు. ఆ ఇంట్లో పెద్దపీట శ్రీ మహాలక్ష్మిగారిదేనని. వాళ్ళు ఆవిడకిచ్చే వేల్యూ తిరుగులేనిదని.

★ ★ ★

మొత్తానికి కోడలిగా గృహప్రవేశం చేశాను ఈ ఇంట్లో ఆర్నెల్లక్రితం.

మాతృస్వామ్యం... పచ్చిగా చెప్పాలంటే ఆడపెత్తనం మీద నాకంత సదభిప్రాయం లేదు. మా నానమ్మ బతికి ఉన్నప్పుడు మా ఇంట్లోనూ అంతే. అంతా ఆవిడ ఇష్టారాజ్యం. ఎవర్నీ నోరెత్తనిచ్చేది కాదు. విరుచుకుపడేది. అజిబిపారేసేది. ఇంట్లో అందర్నీ తన తరవాతే లెక్కగట్టేది.

ఆవిణ్ణే గుర్తుకుతెస్తూ మా అత్త మహాలక్ష్మమ్మో ముందస్తుగానే తన ప్రతాపం నామీద చూపించి బెదరగొట్టిందయ్యో కాస్త బెరుకు, ఇంకొంచెం అయిష్టత. తలెత్తుతోన్న తిరుగుబాటుతనంతోనే కాపురానికి వచ్చాను.

వచ్చినప్పట్నించీ గమనిస్తున్నాను ఈ ఇంటి వాతావరణాన్ని. ఇంటిల్లిపాదికీ శ్రీ మహాలక్ష్మిగారే దేవత. ఎల్ఐసీ, జనచైతన్యవాళ్ళ సింబల్స్‌లాగా మమ్మల్ని కాచి రక్షిస్తోన్న మా ఇలవేల్పు.

వీళ్ళు ఆవిడకెందుకంత ఇంపార్టెన్స్ ఇస్తున్నారో నాకర్థం కావట్లేదు. తెల్లారి లేస్తే 'ఏం కూర చెయ్యమంటారత్తమ్మా' అని అతి వినయంగా అడిగి కానీ వంట మొదలుపెట్టదు మా తోటికోడలు. మా బావగారేమో ప్రతిరోజు రాత్రి భోజనాలయ్యాక తల్లి దగ్గర ఒద్దికగా కూర్చుని తన సైట్లో జరిగిన విషయాలూ విశేషాలూ సైతం ఏరోజువారోజు పూసగుచ్చినట్టు చెబుతాడు. "అమ్మా, మొన్న గోడౌన్‌కీపర్ సుబ్బారావుని పన్నెండు తీసేశానని చెప్పానా- ఈరోజొచ్చి పిల్లలుగలవాణ్ణి. ఈ తప్పు కాయండి- అని కాళ్ళావేళ్ళా పడుతున్నాడు. ఏం చేయమంటావ్?" అని సలహాలూ అడుగుతుంటారు.

మామగారి సంగతా- అడక్కండి. 'జోరూకా గులామ్'. శ్రీధరయితే ఉత్త అమ్మకూచి. ఇంట్లో ఉన్నంతసేపూ ఆవిడ విసుక్కుంటున్నా విదిలించేస్తున్నా 'అమ్మా అమ్మా' అంటూ మేకపిల్లలాగా ఆవిడ చుట్టూనే తిరుగుతుంటాడు. ఇప్పటికీ వచ్చిన శాలరీ వచ్చినట్టే తెచ్చి తల్లి చేతిలో పెట్టేస్తాడు. తన ఖర్చుకి ఆవిణ్ణే అడిగి వందో రెండొందలో జేబులో పెట్టుకుంటాడు. మధ్యమధ్య సెల్‌ఖర్చు పెంచేస్తున్నందుకు చివాట్లు కూడా తింటుంటాడు.

చివరికి పిల్లలు కూడా అంతే. మధ్యాహ్నం సరదాగా స్కూలు క్యాంటీన్లో వెజిటబుల్ పఫ్ తినాలంటే వాళ్ళ బామ్మగారి అనుమతికోసం దేవుళ్ళాడవలసిందే.

"మేమే కాదోయ్, మా తాతగారు కూడా

చేసిందా- మంచి సంబంధం పిల్ల సుఖపడుతుందీ అని తన పుట్టింటివాళ్ళ పసుపు, కుంకం, లక్షలు చేసే నాలుగెకరాల మాగాణి - కట్నం కింద ఇచ్చేసింది. వరుడి తరవువాళ్ళు ఘనంగా పెళ్ళి జరిపించమన్నారని ఎప్పట్నుంచో పోగేసిన డబ్బంతా ఖర్చు చేసి, ఆర్భాటంగా పల్లకీ ఎక్కించి అత్తవారింటికి పంపించింది. ఆయనుండగా కుదర్లేదుగానీ పోగానే అప్పుడు చేసిన అప్పులు తీర్చటానికి ఇల్లు కూడా తాకట్టు పెట్టాల్సివచ్చింది. వాళ్ళూ వీళ్ళూ 'గోపెమ్మగారు మనవల్ని తల్లీ తండ్రీకంటే కూడా ఎక్కువగా చూసుకుంటారను'కోవటం చాలు... ఒళ్ళు పులకరించిపోయేదదేమిటో.

ఆయనన్నట్టు నిజంగానే వెర్రిబాగులదాన్ని. ఆ సంగతి చర్మంకింద కండ మెత్తబడిపోయి, శరీరం ముడతలు తేరిపోయిన తరవాతగానీ తెలిసిరాలా.

వాళ్ళు మాత్రం బదనికల్లాగా నా సారమంతా పీల్చేసుకుంటూ విరక్కాసిన తోటల్లాగా పచ్చగా పైకెదిగిపోయారు. కార్లు, మేడలు, లక్షల్లో సంపాదన. వట్టిపోయిన ఆవులాగా, అరిగిపోయి పనికిరాకుండా పోయిన వస్తువులాగా అయిపోయాన్నేను. ఇప్పుడు వాళ్ళకి నేను పనికిరావట్లా. వెక్కసమయిపోతున్నాను. పరాయిదాన్నయిపోతున్నాను.

మొన్నమొన్నటి వరకూ వీళ్ళకి నేనంటే ఎంత భయం. ఎంత భక్తి, ఎంత ప్రేమ.

సునీత- అదే హరి పెళ్ళాం - వచ్చిన కొత్తల్లో 'అమ్మమ్మగారూ అమ్మమ్మగారూ' అంటూ ఎంత ఒద్దిగ్గా ఉండేది. అడక్కుండానే ఏ వేళప్పుడు ఏమేమి కావాలో అవన్నీ అమర్చిపెట్టేది. కాస్త మొహం చిట్లించితే చాలు గడగడలాడిపోయేది. వేలు కదపాలంటే అనుమతి అడిగేది.

ఇప్పుడు- అమ్మో, పెద్ద ఆరిందఅయిపోయింది. ఇల్లంతా తానే అయి చక్రం తిప్పేస్తోంది. నేనంటే అసలు లెక్కేలేదు. మెత్తగా పక్కకి నెట్టేసిందెప్పుడో. ఇప్పుడావిడే అందరికీ అమ్మగారు. నేనో- ముసలమ్మని.


ఒక్కోసారి ఊరుకోలేక నేనూ ఉన్నానని పించుకోవాలని ఎందులోనన్నా జొరబడాలని చూస్తానా- సందివ్వదు కదా ఆ సునీత. 'అమ్మమ్మా, మీరివన్నీ చేయలేరులే. నేను చూస్తాగా. మీరలా కూర్చోండి చాలు' అంటుంది.

'మీ వంతు సమయం ముగిసిపోయింది' అని కుదేసి చెప్పినట్టుగా లేదూ - ఆ మాట!

అందుకు తగ్గట్టే పౌరుషానికి ఏదో పని స్వయంగా చేసి చూపించాలనుకున్నా - దాని దుంపతెగ అలవాటు తప్పిపోయో, చేతుల్లో పటుత్వం తగ్గిపోయో - నిజంగానే ఆ పనికాస్తా తగలబడే తీరుతుంది. ఏ గ్లాసో, గిన్నో చేయి జారి మొత్తం నేలపాలవుతుంది.

'పనికి రెండు పన్లు. అందుకే చెప్పాను- అమ్మమ్మా, హాయిగా ఓ పక్కన కూర్చోక మీకెందుకివన్నీ అని' అంటుంది సునీత. మాట అయితే సౌమ్యమే. మొహంలో అంతా విసుగే. నాకు తెలీదూ - పిచ్చిదాన్నా.

హరీ అంతే. అదివరకయితే అన్ని విషయాలూ తనతో చెప్పేవాడు. సలహా అడిగేవాడు. ఇప్పుడన్ని వ్యవహారాలూ, సంప్రదింపులూ పెళ్ళాంతోనే. ఏవిట్రా అని అడగబోయినా చెప్పడు. 'పెడినన్నాళ్ళూ మాతో అన్ని పాట్లూ పడ్డావ్. ఇంకా



మా తలనొప్పులన్నీ నీకెందుకు చెప్పు. అన్నీ మేం చూసుకుంటాంగానీ హాయిగా కృష్ణా రామా అనుకో' అంటాడు నవ్వేసి. నీ అవసరం మాకింకేం లేదు అన్నట్టే వినిపిస్తుంది నాకు.

వాళ్ళ సరదాలు వాళ్ళవి. వాళ్ళ ముచ్చట్లు వాళ్ళవి. కలవనీరు, కలుపుకోరు. నేను ఒంటరిదాన్ని అని ఎన్నిసార్లనిపించిందో. ఇన్నేళ్ళూ ఈ సంసారం నాది, ఈ సంసారమే నేను అని, అందులోనే మమేకమై బతికి, ఇప్పుడు అన్నీ వదిలేసి కృష్ణా రామా అనుకోమంటే మనసు కుదిరి చావటంలేదయ్యో. ఏం చెయ్యను?

'పిల్లలతో కాలక్షేపం చెయ్యరాదా నానమ్మా, మాకెన్ని కథలు చెప్పేదానివీ' అంటాడు హరి.

పోనీ అంటే- వాళ్ళకీ నేను పనికిరాను. దగ్గరకన్నా ఆట్టే రారు. ఏమిటో నా పిచ్చిగానీ- కొత్తకొత్తగా ఆదేమిటమ్మా ఆ కంప్యూటర్లూ వీడియోగేములూ ఉంటే ఈ పాతకాలం ముసలమ్మ చెప్పే చందమామ కథలు వాళ్ళకి నచ్చుతాయా.

నా గోలెవరికి పట్టింది. ఎవరు పట్టించుకుంటారు? నిన్న వైదేహి వస్తోందంటే ఎంత సంబరపడ్డానో. ఆడపిల్లకి పుట్టింటి వాళ్ళంటే ఎక్కళ్ళేని ప్రేమా పొంగుకొస్తుందంటారు. వైదేహి వస్తే దాని దగ్గర నా గోడు వెళ్ళబోసుకోవచ్చును గదా అనుకున్నాను.

వచ్చింది. నా వంక తొంగిచూసి ఓ నవ్వు విసిరి వెళ్ళిపోయిందంతే. ఎంతసేపూ వంటింట్లో చేరి వదినగారితో కలిసి ఇకఇకలూ పకపకలూ తప్ప, నానమ్మా అని దగ్గరకన్నా రాదే. చిన్నప్పుడంతా ఎలా ఉండేదని. తన కొంగు వదిలేది కాదు. స్కూల్లో కబుర్లన్నీ రాత్రిళ్ళు నడుంమీద కాలేసి పూసగుచ్చినట్టు చెప్పేది. పద్యాలూ పాటలూ పాడేది. తనకి నిద్రొచ్చేదాకా నన్నూ నిద్రపోనిచ్చేదే కాదు.

ఇప్పుడు చూడు- ఎంత నిర్లక్ష్యమో నేనంటే. సగం అభిమానం చంపుకుని 'ఒసే అమ్మడూ, నా దగ్గర కాసేపు కూర్చోవే' అని అందామని వెళ్ళినందుకు మంచి శాస్తే జరిగింది. కంటిచూపు ఆనక దార్లో దాని కొడుకు ఆడుకుంటుంటే కాలు తొక్కేశానట. చూపు మసగబారిగానీ - కనబడుతోంటే తొక్కేస్తానా - అంతమాత్రం గ్రహించుకోవద్దూ.

ఆ పిల్లడు గుక్కపట్టి ఏడుస్తున్నాడని ఇంటిల్లిపాదీ నావంక ఏదో గొప్ప అపరాధం చేసినట్టు చూడటమే. వైదేహి ఏమందీ- 'పనీ పాటా లేనిదానివి, ఓ మూల

## కలం కదిలించండి

సృజనాత్మకత కలిగిన రచయితలకూ రచయిత్రులకూ ఇదే ఆహ్వానం. మానవ జీవితంలోని వివిధ పార్శ్వాలను స్పృశిస్తూ మధురమైన అనుభూతులను పాఠకులకు పంచే కథలకు 'ఈనాడు' స్వాగతం పలుకుతోంది. భావం ఏదైనా కథనంలో వైవిధ్యం, పాఠకులను ఏకబిగిన చదివించగలిగే బిగువూ ఉండాలి. ఆశావహ దృక్పథంతో సాగే కథలకు ప్రాధాన్యం. కథ సాధారణ చేతి రాతలో ఏడు అర ఠావులకు మించకూడదు.

కథలు పంపాల్సిన చిరునామా:

ఆదివారం అనుబంధం
ఈనాడు కాంప్లెక్స్, సోమాజిగూడ,
హైదరాబాద్-82.

కూర్చోనుండరాదూ - అందరి కాళ్ళూ తొక్కుకుంటూ ఇల్లంతా తిరక్కపోతే' అంటుందా.

'ఆవిడంతే, తిన్నగా ఓ చోట ఉండదు' అని ఇంకోరి ముదలకింపా.

'అయ్యో, తొక్కేసిందా. ఛీఛీ, తాతమ్మ అసలు మంచిది కాదు. బాగా కొట్టేసి ఇంట్లోంచి పంపేద్దాం' అని పిల్లల ఉబ్బగింపా.

ఛీ, వెధవబతుకు... బతక్కపోతేనేమీ - అయినవాళ్ళతోనే అన్ని మాటలు అనిపించుకుంటూ.

అనిపించదూ- నాలుగు పంక్తులు ఓ కాగితం మీద రాసి పెట్టేసి బయటపడ్డానంతే!

"ఏంటి మామ్మా, ఇక్కడ నుంచున్నావ్?"

ఉలిక్కిపడుతూ పాకృతంలోకి వచ్చింది గోపెమ్మ. ఎదురుగా ఉన్నది పోలీస్ కానిస్టేబుల్. తానున్నది బ్యారేజ్ రైలింగుకి ఆనుకుని. కింద నిండుగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ.

మనసయితే ఎక్కడెక్కడికో వెళ్ళిపోయింది గానీ చిన్నమెదడు బాగానే పనిచేస్తూందన్న మాట. వెడదామన్నచోటికే వచ్చి నించుంది.

"ఏమ్మా, గంట నుంచీ చూస్తున్నా... రెండుసార్లు అటునుంచిటు తిరిగొచ్చి ఇక్కడే నుంచున్నావ్. ఏమయిందో చెప్పమ్మా? చూడబోతే అడుక్కుతినేదాన్లా లేవు. పెద్ద కుటుంబంలో మనిషల్లే జరీ చీరా, రాళ్ళ కమ్మలూ... ఏమ్మా" మర్యాదగా మళ్ళీ అడిగాడు కానిస్టేబుల్.

'ఏమని చెప్పడం..? కృష్ణలో దూకేద్దామని వచ్చాననా? ఆత్మహత్య మహాపాపం అన్న మాట అటుంచి నేరం కూడా కదూ. ఎదురుగా ఉన్నది రక్షకభటుడయ్యే - జైలు, కోర్టు, శిక్ష అంటాడా - భగవంతుడా ఈ వయసులో ఇదేం ప్రారబ్ధం' వెలవెలా పోతోంది గోపెమ్మ మొహం.

సమయం రాత్రి పన్నెండు గంటలకు దగ్గరవుతోంది. బ్యారేజ్ మీద జనసంచారం చాలామటుకు తగ్గిపోయింది. కార్లూ, లారీలూ మాత్రం ఒకటి తరవాత ఒకటి దూసుకెడుతున్నాయ్.

"చెప్పమ్మా" రెట్టించాడతను. అతని పక్కకి ఇంకొక కానిస్టేబుల్ కూడా వచ్చి చేరాడు. అతనన్నాడు "భయపడకు మామ్మా, చెప్పు. మీవాళ్ళు ఇంట్లోంచి తరిమేశారా - పద - స్టేషనుకొచ్చి ఒక్క రిపోర్టిచ్చావంటే నిన్ను బయటికి తోసేసిన ఆ నా కొడుకుని లాకప్పులో పడేసి ఏదో వంకన చితక్కొడతాం. దెబ్బకి కాళ్ళ బేరానికొస్తాడు. బతిమిలాడి మరీ నిన్నింటికి తీసికెడతాడు" అని, "ముదనష్టం కాలమొచ్చింది మామా, ఈ రోజుల్లో కనిపెంచినవాళ్ళనే కనికరం లేకుండా ముదివగ్గుల్ని తీసుకొచ్చి ఇలా రోడ్డుమీద వదిలేస్తున్నారు. అలాంటివాళ్ళని అసలు కరుణించకూడదు. పదమ్మా, స్టేషనుకి పోదాం. నీ కొడుకు పేరొక్కటి చెప్పు చాలు... భరణమన్నా కక్కించిగానీ వదలం" సానుభూతి చూపించాడు.

గోపెమ్మకి గుండెల్లో రైళ్ళు పరిగెట్టాయ్. అయ్యో, అయ్యో... హరిని జైల్లో పెడతారా? దెబ్బలు కొడతారా. కోర్టుకీడుస్తారా... అమ్మో, ఎంత గారంగా పెంచుకున్నాను వాణ్ణి. వాడి వేలు కందినా నేనోర్చుకోగలనా? పిచ్చిసన్నాసి, ఇప్పటికూడా నేను అన్నం కలిపెడితే ఇష్టంగా తింటాడు. ఇంటికే తినుబండారం తెచ్చినా - పిల్లలకైనా సరే - నా నోట్లో పెట్టాకే పెడతాడు. అంత అభిమానం వాడికి నేనంటే.

నా పిచ్చికోపం పాడుగానూ- ఒళ్ళెరక్కుండా కృష్ణలో



దూకుంటే ఏమయ్యేది? సర్వనాశనమయ్యేది. చంపి పారేసింది వాళ్ళే అని ఇంటిల్లిపాదినీ జైల్లో పారేసేవారేమో. కోర్టుల చుట్టూ తిప్పేవారేమో. చిలవలూ పలవలూ చేర్చి ఇదంతా పేపర్లో అచ్చేసేవారేమో - రామచంద్రా ఇంటి పరువంతా గంగలో కలవదూ. రేపు హరి తలెత్తుకు ఎలా తిరుగుతాడు?

పాపం- అంతా కలిసి ఆ పిచ్చిమొహం వైదేహిని ఎందుకలా అన్నావని ఆడిపోసుకుంటారేమో. మొదట్నుంచీ దానికి దూకుడెక్కువే. కోపమొచ్చిందంటే పెళుసుగా ఏదేదో అనేస్తుంది. ఆ తరవాత తప్పయిపోయిందని కాళ్ళా వేళ్ళా పడుతుంది. దాని తత్వం నాకు తెలీదూ- చిన్నప్పట్నుంచీ పెంచిన నానమ్మే కదా అని చనువుకొద్దీ ఏదో నోరు జారింది. దానికి నేనింత అఘాయిత్యం చేయాలా? పెద్దరికం తరహాయేనా ఇది. అయ్యయ్యో, ఎంత పొరపాటు చేశాను.

పాపం ఆ సునీత తప్పు మాత్రం ఏముందీ - ఇంటి బాధ్యతంతా తనదే అయిపోయెను. ఆ మాత్రం విసుగుదల ఉండదా. అప్పటికీ నా గురించి ఎంతోకొంత ఆలోచిస్తూనే ఉంటుంది. పిల్లలు అన్నం మెత్తబడిపోయిందని గోల పెడుతున్నా- 'అమ్మమ్మ తినలేరు' అని ఓ ఉడుకు ఎక్కువే రానిస్తూ ఉంటుంది పాపం.

'మేమేదో అవీ ఇవీ నెమరేస్తూనే ఉంటాం. మాతో పెట్టుకోకండి. మీరు పెందరాళే భోంచేసెయ్యండి' అని ముందే వడ్డించేస్తుంది కూడాను. నేనందరితో కలిసి కూర్చోటం ఇష్టంలేదు. చిరాకు. అంచేత అలా చేస్తుందని నేనపార్థంచేసుకుంటే అది నా తప్పవుతుంది కానీ దానిదెందుకవుతుంది?

చింత చచ్చినా పులుపు చావలేదనీ - అసలు నా ఆలోచనల్లోనే దోషమున్నదేమో. కొత్త తరం పరవళ్ళు తొక్కుతూ ముందుకొచ్చినప్పుడు పటుత్వం తగ్గిన పాతతరం మీద ఉదాసీనత తప్పదు. అత్తెలుసుకుని రాజీపడిపోవాలే గానీ హుమ్మని అహంకారం చూపిస్తే ఎలాగ. ప్చ్, నా తొందరపాటు వాళ్ళకెంత అనర్థం తెచ్చిపెడుతోందీ?

ఇంతకీ ఇప్పుడు వీళ్ళకేమని సమాధానం చెప్పడం... ఏం చేయటం?

"నానమ్మా" హరి పిలుపు - ఆత్రంగా, ఆర్ద్రంగా, ఆర్తిగా.

ప్రాణం లేచొచ్చింది గోపెమ్మకి. "వచ్చావా హరీ, ఇంకా రాలేదేమా అనే చూస్తున్నా" అంటూ రెండంగల్లో హరి దగ్గరగా వచ్చేసింది. "వెడదాం, పదపద" అంటూ బైకు స్టార్ట్ చేసేదాకా కంగారుపెట్టింది.

హరి కిక్ కొడుతున్నాడు.

"చూడండి పోలీసు బాబులూ, మీరనుకున్నవేవీ నిజంకాదు సుమా. వీడు నా మనవడు. నేనంటే ప్రాణం. కృష్ణమ్మని చూస్తానంటే నన్నిక్కడ దింపి, వాడి పని చూసుకువచ్చాడు - నన్ను తీసుకువెళ్ళటానికి. అంతే" చెప్పింది గోపెమ్మ.

బండి స్టార్టయింది.

అర్ధరాత్రి కృష్ణని చూడ్డానికి రావటమేమిటో... తీసుకెళ్ళటానికొచ్చిన ఆ మనవడి కళ్ళనిండా ఆ నీళ్ళేమిటో... తిరణాలలో తప్పిపోయిన పసిపిల్లలా, మనవణ్ణి చూడంగానే ఆ వాటేసుకోవటమేమిటో... రివ్వున వెడుతున్న బైకు వంక అయోమయంగా చూస్తూండిపోయారా బీటు పోలీసులు. ★